VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 11-06-2024 సంపుటి : 06 సంచిక : 269 పేజీలు : 8 వెల : రూ

## చంద్రబాబు ప్రమాణానికి మోడీ హాజరు

**స్పష్టత ఇచ్చిన ప్రధాని కార్యాలయం**
**అమిత్ షా సహా పలువురు మంత్రులు, సిఎంల రాక**

అమరావతి,జూన్10: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తున్న క్రమంలో ప్రధాని మోడీ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం స్పష్టత ఇచ్చింది. ఈ ప్రమాణ స్వీకారానికి దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులు వస్తున్నట్లు సమాచారం. సీఎం ప్రమాణ స్వీకారానికి సంబంధించి గన్నవరం దగ్గరలోని కేసరపల్లిలో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెంన్నాయుడు పరిశీలిస్తున్నారు. అయితే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా ఉంది. ఈ సస్పెన్స్‌కు పీఎంఓ తెరదించింది. ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి హాజరవుతారని పీఎంఓ క్లారిటీ ఇచ్చింది. ప్రమాణ స్వీకారానికి మోదీ వస్తున్నారని ఏపీ ప్రభుత్వానికి పీఎంఓ సమాచారం ఇచ్చింది. మాజీ హోంమంత్రి అమిత్ షా



కూడా వస్తున్నట్టు చంద్రబాబు పేషీకి అధికారులు సమాచారం ఇచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల హాజరుపై చంద్రబాబు పేషీలోని ఆరా తీస్తునారు. పలువురు కేంద్ర మంత్రులు కూడా ప్రమాణ స్వీకారానికి వస్తామని చంద్రబాబుకు చెప్పినట్టు సమాచారం. గన్నవరం ఎయిర్ పోర్టులో మొత్తం 12 హెలి ప్యాడ్లకు ఏర్పాట్లు చేశారు. ప్రధాని విమానంతో పాటు ఇతరుల విమానాల కోసం కూడా ఎయిర్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేసింది. వర్షాకాలం కావడంతో ఏర్పాట్లలో జాగ్రత్తగా ఉండాలని సీఎస్ నీరబ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్ పోర్టు నుంచి ప్రమాణ స్వీకారోత్సవ వేదికకు వీఐపీల కాన్వాయి వెళ్లే దారిలో పటిష్ట బందోభస్తు ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు, ప్రధాని భద్రత, తదితర విషయాలపై సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కీలక ఆదేశాలు జారీ చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ

**స్వాగతించిన కార్యాలయ సిబ్బంది**
**పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం**
**ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ప్రధాని**



న్యూఢిల్లీ,జూన్10 : భారత ప్రధానిగా నరేంద్రమోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలుపెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది. మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయరంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుందని సంతకం చేసిన తర్వాత మోదీ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈరోజు మోదీ క్యాబినెట్ తొలి సమావేశం జరగనుంది. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అభ్యర్థించనుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ జరగబోయే సమావేశాల ప్రారంభం రోజున రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రభుత్వ దార్శనికత, ప్రాధాన్యతలను పేర్కొంటారు. 2014, 2019 ఎన్నికల్లో విజయం తర్వాత



రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తాజా ఎన్నికల్లో కూటమి విజయదుందుభితో వరసగా మూడోసారి పీఠమెక్కిన ఘనత సాధించారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత దేశంలో వరసగా మూడోసారి ప్రధాని అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజా కేంద్ర సర్కార్ 71 మంది మంత్రులతో కొలువుదీరింది. అందులో 30 మంది క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని పార్లమెంట్ సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఆయన మూడోసారి తన విధుల్ని నిర్వర్తించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా పీఎంవోలోని ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం ఆయన మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. మోదీతో పాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## రక్తచరిత్ర రాస్తున్న జగన్: లోకేశ్

అమరావతి,మంగళగిరి,జూన్10 వైఎస్ జగన్ ఓడిపోయినా రక్త చరిత్ర రాస్తూనే ఉన్నాడని మంగళగిరి ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లెకి చెందిన టిడిపి నేత గౌరీనాథ్ చౌదరిని దారుణంగా హత్య చేయించారని ఆగ్రహించారు. వైసీపీ ఫ్యాక్షన్ పాలన వద్దని జనం ఛీకొట్టినా, బాబాయ్‌ని చంపినట్టే జనాన్ని చంపుతూ ఉన్నారని ఆరోపించారు. హత్యా రాజకీయాలు ఇకనైనా జగన్ ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గౌరీనాథ్ చౌదరి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితులను వదిలే ప్రసక్తే లేదని, వైసిపి ఫ్యాక్షన్ దాడులకు చెక్ పెడతామని అన్నారు.

## అమరావతికి కొత్త కళ



విజయవాడ, జూన్ 10, ఏపీలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు అధికారులు. జూన్ 12న ఉదయం 11.27 కు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. జూన్ 9న ఢిల్లీలో ప్రధాన మోదీ సహా పలువురు కేంద్ర మంత్రుల ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు చంద్రబాబు. ఈరోజు ఉదయం 9 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు అమరావతికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి నేరుగా ఉండవల్లిలోని తన నివాసంలో బసచేయనున్నారు. ఇప్పటికే ప్రమాణస్వీకారోత్సవానికి సంబంధించి గన్నవరం సమీపంలోని కేసరపల్లి వద్ద ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. వీటిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకార మహోత్సవానికి ప్రధాని మోడీతో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వీవీఐపీలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. వారి రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. చంద్రబాబు చేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. జూన్ 11 రాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఒకసారి ట్రయల్ రన్ కూడా నిర్వహించనున్నారు అధికారులు.అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తుళ్లూరు, తాడేపల్లి, అమరావతి, ఉండవల్లి, గన్నవ రం తదితర ప్రాంతాల్లో సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు ఈ మూడు భవనాలను నిర్మించారు. ఆ తరువాత ఎలాంటి భవనాలు నిర్మించలేకపోవడంతో తుమ్మ చెట్లు, ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలతో నిండిపోయి అడవిని తలపిస్తోంది. గత ఐదేళ్లుగా అమరావతి ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో ఎటు చూసినా నిర్మానుష్యంగా మారి ట్రంక్ రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు కనిపిస్తున్నాయి. వీటన్నింటినీ తొలగిస్తూన్నారు అధికారులు. దీంతో రాజధాని ప్రాంతం కొత్త కళ సంతరించుకుంటోంది. వీటిని తొలగించ డానికి గత మూడు రోజులుగా యుద్ధ ప్రాతిపదికన శ్రమిస్తున్నారు. జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నారు అఖీఆం అధికారులు. పనులు పర్యవేక్షించేందుకు నిన్న సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అమరావతిలో సుడిగాలి పర్యటన చేశారు.

## లోక్‌సభ స్పీకర్‌గా పురంధీశ్వరి..?..

అమరావతి జూన్ 10,;కేంద్రంలో కొత్త ఎన్డియే ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఎంపికపై బీజేపీ అధిష్టానం దృష్టి సారించింది. లోక్‌సభ స్పీకర్ పదవి ఎవరికి ఇవ్వాలనే అంశంపై బిజెపి అగ్రనాయకత్వం కసరత్తు చేస్తోంది.అయితే లోక్‌సభ స్పీకర్ పదవిని తెలుగుదేశం పార్టీకి ఇవ్వాలని ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రధాని మోడీపై ఒత్తిడి తెస్తున్నారు. కానీ అనేక సర్దుబాట్లు, సంప్రదింపుల తర్వాత బిజెపి ఎంపికే లోక్‌సభ స్పీకర్ పదవిని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.దీనిపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బిజెపి తరఫున ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి లోక్ సభ స్థానం నుంచి విజయం సాధించిన ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధీశ్వరికి లోక్‌సభ స్పీకర్ పదవి ఇచ్చేందుకు బిజెపి నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణలో బాగా పనిచేసినందున లోక్‌సభ



స్పీకర్‌గా పురందేశ్వరి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019 మధ్య మోదీ తొలి టర్మ్‌లో సుమిత్రా మహాజన్ మహిళా స్పీకర్‌గా ఉన్నారు. ఇప్పుడు బీజేపీ నారీ శక్తికి పెద్దపీట వేస్తుండడంతో పురంధేశ్వరి పేరును పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు.పురంధేశ్వరి మాజీ మంత్రి, హిందీ, ఆంగ్లంలో కూడా మంచి ప్రావీణ్యం ఉన్నందున ఆమె పట్ల పార్టీ అధిష్టానంగా మొగ్గుచూపుతోంది. తాజాగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పాటులో పురంధేశ్వరి కీలక పాత్ర వహించారు. ఈ ఎన్నికల్లో పురంధేశ్వరి రాజమండ్రి లోక్ సభ నుంచి వైసీపీ అభ్యర్థి గూడురు శ్రీనివాస్ చేతిలో 2,39,139 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. పురంధేశ్వరి రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే 2004లో అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని బాపట్ల నుంచి 14వ లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత డీ లిమిటేషన్‌లో అది ఎస్సీ రిజర్వ్ స్థానం కావడంతో 2009లో విశాఖ పట్నం నుంచి ఎంపీగా పోటీ చేసి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. 2006లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర మానవ వనరులు శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు ఆమె బాధ్యతలు నిర్వహించారు.ఆ తర్వాత ఏపీ విభజన నేపథ్యంలో ఆమె భారతీయ జనతా పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో రాజంపేట నుంచి బీజేపీ తరుపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇక 2024లో రాజమండ్రి నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. ఇంత రాజకీయ నేపథ్యం ఉన్న పురంధీశ్వరి తాజాగా లోక్ సభ స్పీకర్‌గా ఎన్నిక కావడం లాంఛనమే అంటున్నారు. ఒక వేళ లోక్‌సభ స్పీకర్‌గా నియమించబడితే అనంత శయనం అయ్యంగార్, నీలం సంజీవ్ రెడ్డి, జీఎంసీ బాలయోగి తర్వాత ఆ పదవి చేపట్టబోతున్న నాలుగో తెలుగు వ్యక్తిగా ఆమె రికార్డులకు ఎక్కుతారు.

## వైకాపా సైకోలు జైలుకెళ్లడం ఖాయం

**11 సీట్లే ఇచ్చిన ఆగని దాడులు: పట్టాభి**

విజయవాడ,జూన్10: వైఎస్సార్సీపి సైకో మూకలు జైలుకెళ్లడానికి సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరించారు. ప్రజలు మక్కెలు విరగొట్టి 11సీట్లతో మోకాళ్లపై కూర్చోబెట్టినా వైసీపీ నేతల అరాచకాలు ఆగడంలేదని ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లాలో టీడీపీ నేత గిరినాథ్‌ను వైసీపీ సైకో మూకలు దారుణంగా హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్ని ÷ర్ అయ్యారు.టీడీపీ కార్యాయలంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. టీడీపీ కార్యాకర్తలపై లెక్కలేనన్ని దాడులు చేశారని చెప్పారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్రపై 22 సార్లు దాడి చేశారని దుయ్యబట్టారు. ఆనాడు వైసీపీకి ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. చెన్నుపాటి గాంధీపై దాడిచేసి కన్ను పోగొట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రగొండపాలెం, నందిగామలో చంద్రబాబు పర్యటనలపై దాడిచేశారన్నారు. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై చాలాసార్లు దాడి చేశారు... అప్పుడు వైసీపీ నేతలకు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. తనపై దాడిచేసి తన బిడ్డను భయపెట్టినప్పుడు వైసీపీ సైకోలకు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తుందని స్పష్టం చేశారు. కూటమి పార్టీలు ప్రజాస్వామ్య పరిరక్షణ కట్టుబడి ఉన్నాయని ఉద్ఘాటించారు. తెలుగుదేశం హింసను ప్రేరేపించదు... చంద్రబాబు ప్రజాస్వామ్య విలువలను తమకు ఎప్పుడూ గుర్తు చేస్తారని వివరించారు. ఏపీలో ఎక్కడా భౌతికదాడులు జరగవు.. వైసీపీ నేతలు భయపడాల్సిన పనిలేదన్నారు.

## ఏపీలో మందుబాబులకు కొత్త ప్రభుత్వం గుడ్‌న్యూస్..




ఇన్నాళ్లూ ఓ లెక్క.. ఇప్పట్నుంచి ఓ లెక్క అంటున్నారు టీడీపీ సీనియర్ నేత. ఆయన ఏపీలోని మందుబాబులకు గుడ్ న్యూస్ చెప్పారు. అవును ఏపీలో నాన్ బ్రాండెడ్ లిక్కర్‌కు చెక్ పెడుతూ..బ్రాండెడ్ లిక్కర్‌ను మళ్లీ అందుబాటులోకి తెచ్చినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా పాపులర్ అయిన.. కింగ్ ఫిషర్ బీర్లను కంటైనర్లలో తీసుకువచ్చి గోడౌన్‌లలో నిల్వ చేసినట్లు తెలిసింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరగానే.. రాష్ట్ర వ్యాప్తంగా బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగే సూచనలు కనిపిస్తున్నారు. ఈ క్రమంలోనే కింగ్ ఫిషర్ బీర్లతో ఏపీకి వచ్చిన కంటైనర్ వీడియోను టీడీపీ సీనియర్ నేత ఆనం వెంకట రమణారెడ్డి ట్వీట్ చేశారు. 'ఇట్స్ బ్యాక్ ఆల్ ఓవర్ ఏపీ.. కింగ్ దిఫిషర్ చీర్స్' అని ఆయన రాసుకొచ్చారు. ఆ వీడియో ప్రజంట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఆహా.. ఎంత గుడ్ న్యూస్ చెప్పారండీ అంటూ కామెంట్స్ పెడుతున్నారు లిక్కర్ ప్రియులు. మొత్తం మీద చంద్రబాబు ఎలక్షన్ క్యాంపెయిన్‌లో చెప్పినట్లే.. నాణ్యమైన మద్యం అందుబాటులోకి రాబోతుందనే చర్చ జరుగుతోంది. మరోవైపు మద్యం పాలసీపై కూడా ఆసక్తికర చర్చ జరుగుతుంది. కొత్త ప్రభుత్వం రాగానే వైసీపీ గవర్నమెంట్ తీసుకొచ్చిన మద్యం పాలసీని రద్దు చేసి.. కొత్త మద్యం పాలసీని తీసుకొస్తారని ప్రచారం తెలుస్తోంది. డిస్టలరీస్ లైసెన్సు ల ను క్యాన్సిల్ చేసి కొత్త పాలసీని తీసుకొ స్తారని టీడీపీ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో ఉన్న 3,600 లిక్కర్ షాపులను టెండర్ విధానం ద్వారా కేటాయింపులు చేయాలని భావిస్తున్నారు. డిపాజిట్ సొమ్ము తిరిగి చెల్లించనవసరం లేకుండా రూరల్ ఏరియాలో ఒక్కో షాపుకి రూ.45,000 – అర్బన్ ఏరియాలో రూ.55,000 డిపాజిట్ నిర్ణయించే విధంగా కసరత్తు జరుపుతున్నారట. కల్తీ మద్యం లేకుండా.. తిరిగి పాత బ్రాండ్లను వినియోగదారుడికి అందించే విధంగా పాలసీలో మార్పులు చేయబోతున్నారని తెలుస్తోంది.

# సంపాదకీయం

మంగళవారం 11-06-2024

## తెలుగు మంత్రులకు పరీక్షా కాలం !

ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఐదు మంత్రి పదవులు దక్కాయి. ఈ ఐదుగురు ఉమ్మడిగా తెలుగు రాష్ట్రాల సమస్యలకు మేలు జరిగేలా చూడాలి. ఎపికి చెందిన టిడిపి మంత్రులు ఎపి సమస్యలపై నిలదీసేందుకు వెనకాడక పోవచ్చు. అలాగే సమస్యలు ప్రస్తావిస్తామని, తమ పదవులను ఎపి ప్రయోజనాలకోసం వినియోగి స్తామని కేంద్రమంత్రులు రామ్మోమన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లు ప్రకటించారు. వారికి సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంది. ఎపిని బాగుచేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వేజోన్ వంటివి వారి ఎజెండాలో ఉన్నాయి. తెలంగాణలో కూడా అలాంటి సమస్యలు పరిష్కరిం చేందుకు ఎజెండాను తయారు చేసుకునే పనిలో ఇక్కడి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ముందుండాలి. తెలంగాణకోసం లక్షలకోట్లు ఇచ్చామని కాకమ్మకబుర్లు చెబితే ప్రజలు ఇకముందు నమ్మరు. తెలంగాణలో కూడా ఇద్దరు మంత్రులు కొంతకాలం రాజకీయాలను పక్కన పెట్టాలి. అదేపనిగా ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ఎజెండాను పక్కన పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వంతో కలసి సమస్యల కోసం పోరాడాలి. ఇక్కడ ఏ మేలు జరిగినా ప్రజలకే అన్న భావనలో ముందుకు సాగాలి. తమ రాజకీయాల కోసం ప్రజల సమస్యలను పక్కన పెట్టే ప్రయత్నాలు ఇకనుంచి నడవకుండా చూసుకోవాలి. అన్నింటికి మించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్÷–లకు ఎపి సమస్యలపై కొంత డిమాండ్ చేసే పరిస్థితి వచ్చింది. మోడీ బలం కూడా అంతంత మాత్రమే ఉంది. ఈ క్రమంలో దేశం ఎదుర్కొంటున్న ,ముఖ్యంగా ఎపి విభజన సమస్యల పై చర్చల ద్వారా సాధించాకోవాల్సింది చాలా ఉంది. ప్రధాని మోడీ కూడా గతంలోగా కాకుండా కొంత ఉదారంగా వ్యవహరించి ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఇకనుంచైనా సహచరులు, మంత్రులు చెప్పే సమస్యలను పరిష్కరించే లక్ష్యం దిశగా పనిచేయాలి. రాజకీయాల్లో కూడా అప్పుడ ప్పుడు వాతావరణ సమతుల్యత కనిపిస్తుందనడానికి ఇటీవలి ఫలితాలను బేరీజు వేసుకోవచ్చు. ప్రకృతి ప్రమేయం ఇక్కడా కనిపించడం గమనించవచ్చు. తనకు తిరుగులేదనుకున్న వైకాపాను తిరుగుటపా కట్టించిన తీరు చూశాం. 151 సీట్లలో మధ్యలో ఉన్న ఐదును లాగేసుకోవడంతో ఆ పార్టీ 11కు పరిమితం అయ్యింది. తాను అంతా మంచే చేశానని, డబ్బుల పందేరం చేశానని జగన్ వగచినా..జనం నమ్మలేదు. పాలన అంటే డబ్బులు పంచే కార్యక్రమం కాదని జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. చంద్రబాబు కూడా ఇలాంటి ప్రయత్నాల జోలికి పోకుండా రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో పడాలి. అంతుకముందు తనకు తిరుగు లేదన్న బిఆర్ఎస్ అధకారం ఊడబెరికి అవతల పెట్టారు. అయినా ఇంకా ఎగిరెగిరి పడడం చూసి సహించలేని ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఉన్న కోరలను కూడా పీకేశారు. ఇది చాలు..వారి నిర్వాకానికి. అన్నీ తప్పులు చేసి, అప్పులు చేసి, అదే అభివృద్ధి, అదే పాలన అని చెప్పిన జగన్, కెసిఆర్‌లకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఓ రకంగా ప్రకృతి న్యాయం చేసిందనే భావించాలి. ఇది అందరికీ గుణపాఠం కావాలి. అలాగే మోడీని కూడా 240 సీట్లకు పరిమితం చేశారు. ప్రజాస్వామ్యం కలిసి ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇప్పుడు మోడీ కావచ్చు..జగన్ కావచ్చు..రేవంత్ కావచ్చు...ప్రజలను దృష్టి పెట్టుకుని నిర్ణయాలతో ముందుకు సాగాలి. దేశ రాజకీయాలకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ పరిణామాలు, ఆంధ్రప్రదేశ్ తీర్పు ఒక గొప్ప గుణపాఠం అన్నది గుర్తించాలి. మోదీ అనుకున్నట్లుగా నాలుగువందల సీట్లు సాధించివుంటే ఆయనకు పట్టపగ్గాలు ఉండేవి కావు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి విజయం సాధించినా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల పాత్ర రాష్ట్రం వరకే పరిమితమై ఉండేది. దుష్పరిపాలన అంతం అయిందని ప్రజలు భావించేవారు. రాజధాని మొదలైన అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం యధావిధిగా చంద్రబాబు కేంద్రం చుట్టూ తిరగాల్సి వచ్చేది. భేతాళ కథల్లాగా అలుపెరగకుండా చంద్రబాబు పర్యటనలకే పరిమితం అయ్యేవారు. అయితే ఇప్పుడా పరిస్థితి లేనందుకు సంతోషించాలి. ఇప్పుడున్న ఇద్దరు మంత్రులు గట్టిగా పోరాటం చేయాల్సిందే. చంద్రబాబు కూడా నాన్చివేత ధోరణని ప్రదర్శించకుండా నిక్కచ్చిగా నిలదీయగలగాలి. అసెంబ్లీ విజయం కంటె లోక్‌సభకు తెలుగుదేశం నుంచి గెలిచిన సభ్యుల సంఖ్యకు అధిక ప్రాధాన్యం ఏర్పడిందన్న విషయం ఎప్పుడూ గుర్తించి ముందుకు సాగాలి. మోడీ కూడా తనకు సీట్లు తక్కువ ఉన్నాయనే భావంతో పనుల్లో జోరు పెంచాలి. విపక్షాలకు గౌవరం ఇవ్వాలి. పార్లమెంట్ ప్రజల సమస్యలకు వేదికగా మారాలి. మోదీకి పూర్తి మెజారిటీ వచ్చి ఉంటే, చంద్రబాబు ప్రాధాన్యం అత్యంత పరిమితంగా ఉండేది. తెలుగుదేశం బలగం మోదీ ప్రభుత్వ మనుగడకే కీలకం కావడంతో, ఇప్పుడు చంద్రబాబు ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. బీజేపీ ప్రభుత్వం దూకుడుకు ఈ రెండు పార్టీలు క్లళెం వేస్తాయని, వేయాలని దేశంలోని వివిధ వర్గాలు కూడా ఆశిస్తున్నాయి. ఎపికి సంబంధించి గౌరవం ఇచ్చి, అభివృద్ధికి ఆసరా ఇచ్చినంత కాలం చంద్రబాబు మిత్రధర్మానికే కట్టుబడి ఉండవచ్చు. లేకుంటే ప్రత్యామ్నాయం కూడా వెంటనే ఉంది. అవతల ఇండియా కూటమి కూడా బలంగానే ఉందన్న విషయం గమనించి దేశం కోసం మోడీ నిజంగానే కష్టపడాలి. ఇంతకాలం చేసిన ప్రచారార్భాటాలు పక్కన పెట్టాలి. ఏకపక్ష పాలనకు, సంకీర్ణ భాగస్వామ్యపాలనకు తేడా ఇప్పుడు ప్రజలు కూడా గమని స్తుంటారు. ఎవరు కట్టు తప్పినా ప్రజలు చూస్తూనే ఉంటారు. ఒకే దేశం ఒకే నాయకుడు అని భ్రమిస్తే మోడీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

## మోదీ మూడో ప్రభుత్వంలో.. ఏడుగురు మహిళా మంత్రులు



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆదివారం ఏర్పడిన మూడో ప్రభుత్వంలో 72 మంది కేంద్ర మంత్రులున్నారు. వీరిలో ఏడుగురు మహిళలు. గతంలో ఆర్థిక, రక్షణ మంత్రిత్వ శాఖలు నిర్వహించిన రాజ్యసభ సభ్యురాలైన నిర్మలా సీతారామన్‌తోపాటు జార్ఖండ్‌లోని కోడెర్మా ఎంపీగా రెండుసార్లు గెలిచిన అన్నపూర్ణా దేవి కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో అన్నపూర్ణా దేవి విద్యాశాఖ సహాయ మంత్రిగా ఉన్నారు.కాగా, ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ మిత్రపక్షమైన అప్నా దళ్ (సోనేలాల్) అధినేత్రి అనుప్రియా పటేల్ కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ తొలి ప్రభుత్వంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రిగా ఆమె పనిచేశారు. మోదీ రెండో ప్రభుత్వంలో వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పార్టీ గెలిచిన ఎంపీ స్థానాల సంఖ్య రెండు నుంచి ఒకటికి పడిపోయింది.మరోవైపు 30 ఏళ్ల రక్షా ఖడ్సే మరో కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. మహారాష్ట్రకు చెందిన రాజకీయ నేత ఏక్‌నాథ్ ఖడ్సే కోడలైన ఆమె రేవర్ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచారు. గతంలో సర్పంచ్‌గా, జిల్లా పరిషత్ సభ్యురాలిగా ఆమె పనిచేశారు.కర్ణాటక నుంచి రెండుసార్లు బీజేపీ ఎంపీగా గెలిచిన శోభా కరంద్లాజే కూడా కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో కూడా ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖల సహాయ మంత్రిగా ఆమె ఉన్నారు.కాగా, మధ్యప్రదేశ్‌లోని ధార్ ఎంపీ స్థానం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచిన సావిత్రి ఠాకూర్ ఆదివారం కేంద్ర సహాయ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ మూడో ప్రభుత్వంలో తొలిసారి మంత్రి పదవిని ఆమె చేపట్టారు. మధ్యప్రదేశ్‌లోని భావ్‌నగర్ ఎంపీగా గెలిచిన 57 ఏళ్ల నిముబెన్ భంబనియా కూడా తొలిసారి కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఉపాధ్యాయురాలైన ఆమె గతంలో భావ్‌నగర్ మేయర్‌తోపాటు స్థానిక బీజేపీలో పలు పదవులు చేపట్టారు. మరోవైపు మోదీ మూడో ప్రభుత్వంలో కేంద్ర మంత్రులుగా ఏడుగురు మహిళలు ఉండగా, గత ప్రభుత్వం లో పది మంది మహిళా మంత్రులు ఉన్నారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 74 మంది మహిళలు ఎంపీలుగా గెలిచారు. అయితే 2019లో ఎన్నికైన 78 మందితో పోలిస్తే ఈసారి మహిళా ఎంపీల సంఖ్య స్వల్పంగా తగ్గింది.

## దారి తప్పుతున్న వారిలో వీళ్లే అధికం..

### వాటికి బానిసా అవుతున్న మైనర్లు..



హైరాబాద్: చదువుకునే వయసులో దారి తప్పుతున్నారు మైనర్లు. మద్యం మత్తుకు బానిసై తల్లిదండ్రులకు భారంగా మారుతున్నారు. అయితే ఇది ఒక్కరిద్దరితో పరిమితం కాదు. దాదాపు అన్ని మురికివాడలు, బస్తీలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.బస్తీకి చెందిన యువకులు వైన్ షాపులకు వెళుతుండగా, సంపన్నుల కొడుకులు పబ్?లకు వెళ్లి మత్తులో ఊగుతున్నారు. ఇలా పబ్స్, వైన్స్ షాపులకు వెళ్తూ గతి తప్పుతున్నారు మైనర్లు. ఆట, పాట తప్పితే ఇంకేమీ తెలియనటువంటి వయసులో మద్యానికి, గంజాయికి బానిసవుతున్నారు మైనర్లు. వీరిని చూస్తుంటే అటు పోలీసులు, ఇటు తల్లిదండ్రులు కలవర పడుతున్నారు.ఈ మధ్యకాలంలో రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ రేసింగ్?లకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వారి నుంచి కోటి రూపాయలు విలువ చేసేటటువంటి బైకులను సీజ్ చేశారు. అయితే ఈ రేసింగ్?లలో మైనర్లు సైతం ఎక్కువగా పాల్గొన్నట్లు చెప్తున్నారు. ఒకవైపు పబ్స్, మద్యం బానిసలుగా మారడమే కాకుండా రేసింగ్?లలో పాల్గొని ప్రాణాలను సైతం కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల కాలంలో మైనర్లు చదువును బంద్ చేసి ప్రేమ పేరుతో తల్లిదండ్రులను కాదనుకొని వెళ్లిపోయిన కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. అందులో ఎక్కువగా 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉంటున్నారు. దీంతో వారి ఆచూకీ కోసం తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారు. ఇదంతా ఎక్కువగా బస్తీలోనే జరుగుతున్నట్లు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు, వాటి గణాంకాలు చెబుతున్నాయి. చదువుకునే వయసులో ప్రేమ పేరుతో బయటికి వెళ్లి కష్టాలు పడడం ఆ తర్వాత పరిస్థితులను బట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.మరోవైపు బస్తీలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మద్యానికి బానిసై అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. రాత్రి కాగానే మద్యం తాగి పోకిరీ చేష్టలకు పాల్పడుతున్నారు. బస్తీల్లో బెల్ట్ షాపులు అధికంగా ఉండటంతో చాటుమాటుగా వెళ్లి మద్యం తాగుతున్నట్లు సర్వేలో తెలిసింది. మైనర్లకు మద్యం సరఫరా చేసే వారిపై కేసులు పెట్టాలని స్వచ్ఛంద సంస్థలు పోలీసులు సైతం కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాల పరిస్థితి ఈ విధంగా ఉంటే ధనవంతులు బిడ్డలు వీకెండ్ రాగానే పబ్బులు, హుక్కా సెంటర్లు అంటూ దారి తప్పుతున్నారు. ఈ విధంగా హుక్కా సెంటర్ల పై దాడి చేసిన పోలీసులు.. కొంతమంది మైనర్లపై కేసులు కూడా నమోదు చేసిన ఉదంతాలు ఉన్నాయి. ఇలా సంపన్నుల కొడుకులు ఒకవైపు, అలా బస్తిలో ఉన్నటువంటి మైనర్లు మరోవైపు చిన్న వయసులోనే తప్పు దారి పట్టడంతో అటు తల్లిదండ్రులను ఇటు పోలీసులను సైతం భయాందోళన గురి చేస్తున్నాయి. వీటిపై ఎంత కౌన్సిలింగ్ చేసినా వారి ప్రవర్తనలో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. దీనిపై కఠినమైన నిబంధనలు, చట్టాలు తీసుకొస్తే తప్ప తమ బిడ్డలు తల్లదండ్రుల చేతికి అందిరారు అని భావిస్తున్నారు. మరి ప్రభుత్వాలు దీనిపై ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి

## వెంచర్‌ను నుంచి అదో రకమైన వాసన.. పోలీసులు వచ్చి చెక్ చేయగా.. వామ్మో

హైరాబాద్: మరీ ఇలా తయారయ్యారు ఏంట్రా బాబు అంటారు.. ఇతను చేసిన పని ఏంటో తెలిశాక. ఎక్కడ నుంచి అయినా తెచ్చుకుంటే ఇబ్బంది అవుతుంది అనుకున్నాడో ఏమో.. తన వెంచర్‌లోనే పాడు పనికి తెరలేపాడు.అయితే పోలీసులకు అతని గురించి ఉప్పు అందడంతో అడ్డంగా బుక్కయ్యాడు. అవును గంజాయి



మొక్కలు పెంచుతున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జహీరాబాద్ పట్టణ సమీపంలో గల తిరుమల వెంచర్‌లో ఓనర్ ఎ.రాఘవరెడ్డి.. గంజాయి మొక్కలను పెంచుతున్నాడు. ఆ సమీప ప్రాంతాల్లో నివశించేవారికి కాస్త విచిత్రమైన వాసన వస్తూ ఉండటంతో పోలీసులకు సమాచారమిచ్చారు. మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ శనివారం వెంచర్‌ను తనిఖీ చేయగా బాగా ఏపుగా పెరిగిన 12 గంజాయి మొక్కలు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకొని ఆయన్ను అరెస్టు చేసినట్లు సీఐ వీణారెడ్డి తెలిపారు. వాటి విలువ రూ.1.20 లక్షలు ఉండవచ్చని తెలిపారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత?.

గుర్తుతెలియని వ్యక్తులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్?లో వదిలేసిన 27 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు సీజ్ చేశారు. రైల్వే అర్బన్ డీఎస్పీ జావెద్ తెలిపిన డీజల్స్ ప్రకారం.. ఎస్సై మాజీద్ శుక్రవారం మధ్యాహ్నం సిబ్బందితో కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్?లో తనిఖీలు చేస్తుండగా, ప్లాట్ ఫాం నంబర్–1పై ఓ ట్రాలీ బ్యాగ్, బ్యాక్?ప్యాక్ బ్యాగ్ ?అనుమానాస్పదంగా కనిపించాయి. కొన్నిగంటల పాటు అవి అక్కడే ఉన్నాయని తెలుసుకుని సీజ్ చేశారు. ఓపెన్?చేసి చూడగా, 27 కిలోల గంజాయి కనిపించింది. బ్యాగులను ఎవరు తెచ్చి పెట్టారు? ఎలా వచ్చాయని పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు. సీసీ ఫుటేజ్ డేటాను పరిశీలిస్తున్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తెలుగోళ్ల సత్తా..

### తొలి వంద ర్యాంకుల్లో 20 మనవే



హైదరాబాద్, జూన్ 10: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) విద్యా సంస్థల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పరీక్ష ఫలితాలు ఆదివారం విడుదలైన సంగతి తెలిసిందే.ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు సత్తాచాటారు. టాప్ -10 ర్యాంకుల్లో మూడు తెలంగాణ, నలుగురు ఏపీ విద్యార్థులే కైవసం చేసుకున్నారు. వంద ర్యాంకుల్లో 20 మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే ఉన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 12 వేల మంది అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించారు. హైదరాబాద్ విద్యార్థి బీ సందేశ్ ఆలిండియా మూడోర్యాంకుతో అదరగొట్టాడు. ఇక పుట్టి కుశాల్‌కుమార్ ఐదోర్యాంకు, ఎస్ఎస్‌డీబీ సిద్ధిక్ పదో ర్యాంకుతో సత్తాచాటారు. నంద్యాల జిల్లా గోస్పాడు మండలం నెహ్రూనగర్‌కు చెందిన భోగలపల్లి సందేశ్ 360కి గాను 338 మార్కులతో జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించారు. అనంతపురం జిల్లాకు చెందిన పుట్టి కుశాల్ కుమార్ 334 మార్కులతో 5వ ర్యాంకు, కర్నూలు జిల్లాకు చెందిన కోడూరు తేజేశ్వర్ 331 మార్కులతో 8వ ర్యాంకు, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అల్లడబోయిన ఎస్ఎస్‌డీబీ సిద్విక్ సుహాస్ 329 మార్కులతో 10వ ర్యాంకుతో మెరిశారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ టాపర్‌గా ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన వేద్ లహోటి 360 మార్కులకు గానూ 355 మార్కులతో సత్తా చాటాడు.ఆలిండియా టాప్ -10లో ఐఐటీ మద్రాస్ జోన్ నుంచి నలుగురు విద్యార్థులు చోటు దక్కించుకున్నారు. దీంట్లో ముగ్గురు తెలంగాణ విద్యార్థులుండటం విశేషం. మద్రాస్ జోన్ నుంచి టాప్ -100లో 9, టాప్ -200లో 13, టాప్ -300లో 27, టాప్ -400లో 38, టాప్ -500లో 48 మంది విద్యార్థులున్నారు. మద్రాస్ జోన్ నుంచి మొత్తంగా 5,136 మంది క్వాలిఫై అయ్యారు. తెలంగాణ విద్యార్థి శ్రీనిత్య దేవరాజ్ 268 మార్కులతో మద్రాస్ జోన్ మహిళా టాపర్‌గా నిలిచింది.కాగా ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు1,86,584 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వారిలో 1,80,200 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 48,248 మంది క్వాలిఫై అయ్యారు. 2023లో 43,773 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు. దీంతో ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌లో ఉత్తీర్ణత శాతం పెరిగినట్లైంది. ఈ ఏడాది క్వాలిఫై మార్కులు కూడా పెరిగాయి. గతేడాది జనరల్ ర్యాంకు కటాఫ్ 86 ఉండగా ఇప్పుడు 109కి పెరిగింది. ఓబీసీ 98, ఈడబ్ల్యూఎస్ 98, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీలకు 54గా కటాఫ్ నిర్ణయించారు. ఈ ఏడాది మొత్తం అబ్బాయిలు 1,43,637 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 1,39,180 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 40,284 మంది క్వాలిఫై అయ్యారు. అమ్మాయిలు 42,947 మంది దరఖాస్తు చేసుకుంటే, 41,020 మంది హాజరయ్యారు. వీరిలో 7,964 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు. ఈ ఏడాది జనరల్ క్యాటగిరీ విద్యార్థులు 14 వేల మంది, ఎస్సీ క్యాటగిరీలో 13వేల మంది, ఓబీసీ కేటగిరీలో 9వేల మంది క్వాలిఫై అయ్యారు.

క్యాటగిరీ వారీగా జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో క్వాలిఫై అయిన విద్యార్థుల వివరాలు

జనరల్ క్యాటగిరీ: 14,083 మంది
జనరల్ పీడబ్ల్యూడీ క్యాటగిరీ: 236 మంది
ఓబీసీ ఎన్‌సీఎల్ క్యాటగిరీ: 9,281 మంది
ఓబీసీ పీడబ్ల్యూడీ క్యాటగిరీ: 218 మంది
జనరల్ ఈడబ్ల్యూఎస్ క్యాటగిరీ: 5,423 మంది
ఈడబ్ల్యూఎస్ పీడబ్ల్యూడీ క్యాటగిరీ: 85 మంది
ఎస్సీ క్యాటగిరీ: 13,794 మంది
ఎస్సీ పీడబ్ల్యూడీ క్యాటగిరీ: 41 మంది
ఎస్టీ క్యాటగిరీ: 5,073 మంది
ఎస్టీ పీడబ్ల్యూడీ క్యాటగిరీ: 14 మంది

## తప్పతాగి.. గ్రూప్ 1 పరీక్ష విధులకు హాజరైన ఉద్యోగి! ఎక్కడంటే..

కరీంనగర్, జూన్ 10: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఆదివారం టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.అయితే ఓ పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహించేందుకు వచ్చిన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఫూటుగా మద్యం సేవించి విధులకు హాజరయ్యాడు. పరీక్ష సమయంలో తోటి సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడంతో పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలో ఆదివారం (జూన్ 9) చోటుచేసుకున్నది. వివరాల్లోకెళ్తే..కరీంనగర్ జిల్లా జమ్మికుంట రెవెన్యూ శాఖలో



జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మీర్జా పర్వేజ్ బేగ్ అనే ఉద్యోగికి.. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో తిమ్మాపూర్‌లోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కాలేజీలోని సెంటర్‌లో ఐడెంటిఫికేషన్ ఆఫీసర్‌గా డ్యూటీ వేశారు. ఆదివారం ఉదయం పరీక్ష ప్రారంభ సమయానికి.. అప్పటికే మద్యం తాగి సెంటర్‌కు చేరుకున్నాడు. మద్యం మత్తులో ఉన్న ఆయన తోటి సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడు.అభ్యర్థులు అందరూ తమకు కేటాయించిన గదుల్లోకి వెళ్లగానే బయటకు వచ్చి.. పక్కనే ఉన్న వైన్స్‌లో బీరు కొనుగోలు చేశాడు. అనంతరం రోడ్డు పక్కన తాగుతూ కనిపించాడు. గమనించిన పోలీసులు వెంటనే అడిని పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌కి చేరుకున్న తర్వాత కూడా ఎస్సైల మీదికే తిరగబడుతూ హల్ చల్ చేశాడు. పోలీసులు బ్రీత్ అనలైజర్ టెస్ట్ నిర్వహించగా.. పరీక్షలో 173 శాతం ఆల్కహాల్ పాజిటివ్ వచ్చింది. పైగా ఐడెంటిఫికేషన్ ఆఫీసర్‌గా అభ్యర్థులు సెంటర్‌లోకి వెళ్లేవరకే తన డ్యూటీ అని, తన డ్యూటీ అయిపోయాకే బయటకు వచ్చానని, అసలు తననెందుకు స్టేషన్‌కు తీసుకువచ్చారని స్టేషన్‌లోని పోలీస్ సిబ్బందితో వాదనకు దిగాడు. ఈ క్రమంలో ఎల్ఎండీ ఎస్సై చేరాలు, గన్నేరువరం ఎస్సై నరేశ్‌తోపాటు పోలీసులతో మీర్జా పర్వేజ్ బేగ్ గొడవపడ్డాడు. అదే రోజు మధ్యాహ్నం రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తోన్ మరో ఉద్యోగితోపాటు, కుటుంబసభ్యులు వచ్చి ఆ ఉద్యోగిని స్టేషన్ నుంచి తీసుకెళ్లారు.

# చరిత్ర తిరగరాసిన మాగుంట

ఒంగోలు, జూన్ 10  వైసిపి కంచుకోటలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి చరిత్ర తిరగరాశారు. పాతికేళ్ల తర్వాత ఒంగోలు పార్లమెంట్ స్థానంలో ఎట్టకేలకు టీడీపీ జెండా ఎగరవేశారు. వైసీపీ నుంచి టీడీపీలోకి మారినా సిట్టింగ్ స్థానం పదిలంగా ఉంది. ఇంతకీ వైసీపీ కంచుకోటలో పాతికేళ్ల తర్వాత టీడీపీ జెండా ఎలా ఎగిరింది.తెలుగుదేశం పార్టీకి ఒంగోలు పార్లమెంట్ స్థానం కొరకరాని కొయ్యగా ఉంటూ వచ్చింది. ఎంపిగా పోటీ చేయడానికి ఇక్కడ టిడిపి నుంచి అభ్యర్థులు ముందుకు రారట? ఇది ఈ ఒక్కసారికాదట? ప్రతిఎన్నికల్లో ఇదేతంతు నడుస్తుందట.. టీడీపీ ఆవిర్భావం నుంచి 2019 వరకు ఇక్కడ పదిసార్లు ఎన్నికలు జరిగితే కేవలం రెండుసార్లు మాత్రమే టీడీపీ గెలవడంతో ఇక్కడ టిడిపి నుంచి పార్లమెంట్‌కు పోటీ చేస్తే అంతే సంగతులు అన్నట్టుగా మారిందట. ఒంగోలు ఎంపిగా పోటీ చేసేందుకు ముందునుంచి ఎవరూ ఆసక్తి చూపించకపోతుండటంతో అప్పటికప్పుడు ఎవరో ఒకరిని పట్టుకొచ్చి ఎన్నికల బరిలో దింపి బలిచేస్తారన్నది నానుడిగా మారిపోయిందట. అయితే ఈసారి ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన మాగుంట శ్రీనివాసులురెడ్డి పాతికేళ్ల తర్వాత చరిత్ర తిరగరాశారు. ఎట్టకేలకు టిడిపి జెండాను ఒంగోలు పార్లమెంట్‌లో ఎగరవేశారు.ఒంగోలు పార్లమెంట్ స్థానం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేది. 1952లో ద్విసభ్య పార్లమెంట్ నియోజకవర్గంగా ఉన్న ఒంగోలు 1957 ఎన్నికల్లో ఏకసభ్య నియోజకవర్గంగా మారింది. 1952 నుంచి 2019 వరకు 17 సార్లు ఒంగోలు పార్లమెంట్ స్థానానికి ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 10 సార్లు, ఇండిపెండెంట్లు రెండుసార్లు? సీపీఐ ఒకసారి, రెండుసార్లు టిడిపి, రెండుసార్లు వైసిపి అభ్యర్థులు గెలుపొందారు. ఒంగోలు పార్లమెంట్ స్థానంలో అప్పట్లో కాంగ్రెస్ హవా అంతా ఇంతా కాదట. ఒంగోలు నియోజకవర్గానికి ఏమాత్రం సంబంధం లేని సినీనటుడు కొంగర జగ్గయ్య 1967లో ఒంగోలు నుంచి పార్లమెంట్‌కు కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసి గెలుపొందడమే ఇందుకు నిదర్శంగా చెబుతారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తేచాలు ఆయన ఎంపి అయిపోయినట్టే అనేలా ఉండేది అప్పట్లో కాంగ్రెస్ హవా.మరోవైపు టిడిపి ఆవిర్భావం తరువాత 2019 వరకు పదిసార్లు ఎన్నికలు జరిగితే టిడిపి కేవలం రెండే రెండుసార్లు మాత్రమే గెలుపొందింది. 1984లో బెజవాడ పాపిరెడ్డి, 1999లో కరణం బలరాంలు టిడిపి పార్టీ నుంచి పోటీ చేసి ఎంపిలుగా గెలిచారు. 1999 తరువాత టిడిపి అభ్యర్థులు ఒంగోలు నుంచి పార్లమెంట్‌కు వెళ్ళిందే లేదు. తెలుగు రాష్ట్రాల విభజనకు పూర్వం కాంగ్రెస్ , విభజన తరువాత వైసిపికి ఒంగోలు పార్లమెంట్ కంచుకోటగా మారింది? వైసిపి ఆవిర్భావం తరువాత 2014లో వైవి సుబ్బారెడ్డి, 2019 మాగుంట శ్రీనివాసులురెడ్డి వైసిపి అభ్యర్థులుగా వరుసగా



గెలిచారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉండటమే ఇందుకు కారణంగా భావిస్తారు.ఒంగోలు పార్లమెంట్ స్థానం మొదటి నుంచి టిడిపికి కొరకరాని కొయ్యగానే ఉందట? టిడిపి ఆవిర్భావం తరువాత 1984లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒంగోలు నుంచి టిడిపి అభ్యర్థిగా బెజవాడ పాపిరెడ్డి పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత వరుసగా నాలుగుసార్లు టిడిపి పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయింది. పదిహేనేళ్ళ తరువాత 1999లో టిడిపి పార్టీ టికెట్‌పై కరణం బలరాం పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత 25 ఏళ్ళుగా టిడిపి ఇక్కడ గెలిచిందే లేదు.ఈ పాతికేళ్ల కాలంలో టిడిపి నుంచి ఒకసారి పోటీ చేసిన అభ్యర్థి మరోసారి పోటీచేసేందుకు ముందుకు రావడం లేదట. దీంతో టిడిపికి ప్రతి పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త అభ్యర్థి కోసం వెతుకులాట తప్పనిసరిగా మారిందట. 2004 , 2009, 2014, 2019లో కొత్త వ్యక్తులే పోటీ చేస్తూ వచ్చారు, ఓడిపోయారు? నిన్నటి వరకు టిడిపి పార్టీకి ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ఒక నాయకుడంటూ ఎవరూ లేరట. నామ్‌కేవాస్తే పార్లమెంట్ ఇన్‌చార్జిలుగా కొంతమందిని నియమించినా పూర్తిస్థాయి నాయకుడు ఎవరూ ముందుకు రాలేదట. ఆ వచ్చే వాళ్లు కూడా గుర్రం ఎగరవచ్చు, అన్న ఆశతో తప్పితే గెలిచి ఉద్ధరిస్తాం అన్న నమ్మకం మాత్రం ఉండదనేవారట.ఒంగోలు పార్లమెంట్ పరిధిలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఓట్లు అధికంగా ఉన్నాయి. దీంతో ఇక్కడ పోటీ చేసే అభ్యర్థులు ఎక్కువగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాళ్ళే ముందుకు వస్తారట. అందుకు అనుగుణంగానే కాంగ్రెస్, టిడిపి, వైసిపి పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే ఎక్కువసార్లు టికెట్లు ఇచ్చారట. అందుకే ఇక్కడ 17 సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగితే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 12 మంది అభ్యర్థులు గెలిచారని విశ్లేషకులు లెక్కలు చెబుతారట. 1977లో ముప్పవరపు వెంకయ్యనాయుడు పోటీ చేసినా ఓటమి తప్పలేదట. 1977లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రస్తుత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు భారతీయ లోక్‌దళ్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1,62,881 ఓట్లు సాధించి రెండోస్థానంలో నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి పులి వెంకటరెడ్డి చేతిలో 90 వేల ఓట్ల తేడాతో వెంకయ్య నాయుడు ఓడిపోయారు. ఈ పరిస్థితుల్లో ఒంగోలు పార్లమెంట్ నుంచి నెల్లూరు నుంచి వలసవచ్చిన మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో కాంగ్రెస్ నుంచి తొలిసారి పోటీ చేసి గెలుపొందారు. అప్పటి నుంచి మాగుంట కుటుంబం ఇక్కడ పాతుకుపోయిందట.ఆ తరువాత 1996, 1998, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి మాగుంట కుటుంబ సభ్యులు పోటీ చేసి గెలుపొందారు.రెడ్డి సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉండటంతో టిడిపి కూడా 1991,1996,1998, 2004, 2014 ఎన్నికల్లో రెడ్డి సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులకే టికెట్లు ఇచ్చినా వర్కవుట్ కాలేదట. అప్పట్లో కాంగ్రెస్, ఇప్పట్లో వైసిపి పార్టీలకే ప్రధానంగా రెడ్డి సామాజిక వర్గం పట్టం కడుతూ వస్తోందట? దీంతో టిడిపికి ఒంగోలు పార్లమెంట్ స్థానం అందని ద్రాక్షలాగా మారిపోయిందట. మరి ఈసారి కూడా ఇంతేనా? అంటే మాగుంట రూపంలో టిడిపికి 2024 ఎన్నికల్లో కలిసి వచ్చిందట. వైసిపి సిట్టింగ్ ఎంపిగా ఉన్న మాగుంట ఆపార్టీ నుంచి తిరిగి టికెట్ ఆశించి భంగపడ్డారు. దీంతో ఈసారి టిడిపి నుంచి ఆయన బరిలో దిగారు. వైసిపి నుంచి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీ చేశారు. అయితే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒంగోలుకు కొత్త కావడంతో పాటు ఆయనకంటూ ప్రత్యేకంగా ఒక కేడర్ లేకపోవడం ఆయనకు మైనస్‌గా మారిందట. ఈ పరిస్థితుల్లో ఒంగోలు పార్లమెంట్ నుంచి ఈసారి వైసిపి సిట్టింగ్ ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పోటీ చేయడంతో గత 30 ఏళ్లుగా మాగుంట కుటుంబానికి వ్యక్తిగతంగా ఉన్న అభిమానులు, టిడిపి కేడర్ తోడవడంతో ఈసారి టిడిపి నుంచి మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలుపొందినట్టు విశ్లేషిస్తున్నారు.వైసిపి నుంచి టికెట్ రాకపోవడంతో పాటు, ఈసారి టిడిపి "పవనాలు" రాష్ట్రంలో బలంగా వీచడంతో మాగుంటకు కలిసివచ్చిందని భావిస్తున్నారు. ఎన్‌డిఏ కూటమిలో ఉన్న జనసేన బలం, బిజెపి పార్టీ కేడర్ సపోర్ట్‌తో ఈసారి టిడిపి ఒంగోలు పార్లమెంట్ సెగ్మెంట్‌లో బలమైన కేడర్‌ను సొంతం చేసుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో వైసిపి కంచుకోటగా ఉన్న ఒంగోలు పార్లమెంట్‌లో టిడిపి నుంచి పోటీచేసిన మాగుంట పాతికేళ్ళ తరువాత టిడిపి జెండా ఎగరవేసేలా పరిస్థితులు దారితీశాయని అంచనా వేస్తున్నారు? ఏదిఏమైనా ఒంగోలు పార్లమెంట్ స్థానంలో పాతికేళ్ళ తరువాత టిడిపి గెలుపొందడం ఆపార్టీ శ్రేణులకు నూతనోత్సాహన్ని నింపిందనడంలో సందేహం లేదు.

## బాలయ్యకు ఘన స్వాగతం

హిందూపురంఏపీలో జరిగిన హోరాహోరీ గా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే బాలకృష్ణ తొలిసారిగా శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో అడుగు పెట్టారు. బాలకృష్ణకు అడుగడుగున నీరాజనం పలికారు టిడిపి శ్రేణులు. కర్ణాటక సరిహద్దు లో కొడికొండ చెక్పోస్ట్ వద్ద ఆ ప్రాంత టిడిపి నాయకులు కార్యకర్తలు బాలకృష్ణకు ఘన స్వాగతం పలికారు. అక్కడినుండి ఎమ్మెల్యే బాలకృష్ణ భారీ కాన్వాయ్ తో హిందూపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో కి చేరుకున్నారు ఎమ్మెల్యే బాలకృష్ణ. ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యమైన టిడిపి కేంద్ర రాజకీయాల్లో కీలక బాధ్యత వహించడంపై స్థానిక టిడిపి కార్యకర్తల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. ఎమ్మెల్యే బాలకృష్ణ కు స్థానిక టిడిపి నాయకులు బ్రహ్మ రథం పట్టారు ఆద్యాంతం బాలయ్యకు కొడికొండ.చెక్పోస్ట్ నుండి హిందూపురం లోని తన క్యాంప్ కార్యాలయం వరకు భారీ ఎత్తున తరలివచ్చారు టిడిపి శ్రేణులు. అయితే బాలకృష్ణ తన క్యాంప్ కార్యాలయంలోకి అడుగుపెట్టడానికి శుభ ముహూర్తం చూసుకొని కాసేపు వెయిట్ చేశారు బాలకృష్ణ. శుభ ముహూర్తం మేరకు బాలకృష్ణ తన క్యాంప్ కార్యాలయంలోకి కుడికాలు మోపి ఇంట్లోకి వెళ్లారు బాలకృష్ణ.

# పాపం... నల్లారి...



తిరుపతి, జూన్ 10, ఈ ఎన్నికల్లో అత్యంత అన్ లక్కీ ఫెలో ఎవరైనా ఉన్నారంటే మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. ఇంత హోరు గాలిలోనూ ఆయన గెలవలేకపోయారు. పార్టీలు మారినా ఫలితం లేకుండా పోయింది. పదేళ్ల పాటు వెయిట్ చేసి మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఈసారి గెలవలేకపోయారు. ఆయన గెలిచి ఉంటే కేంద్ర మంత్రి వర్గంలో స్థానం దక్కి ఉండేది. కానీ బ్యాడ్ లక్ .. ఆయనను ప్రజలు ఆదరించలేదు. ఈసారి గాలిలో గెలవకలేకపోయిన వాళు అత్యంత దురదృష్టవంతులు. అందులో ఒకరు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని చెప్పక తప్పదు. ఎందుకంటే పట్టున్న నేతగా ఆయన గెలవాల్సిన సమయంలో గెలవలేకపోయారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పనిచేశారు. పదేళ్ల పాటు పోటీకి దూరంగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ కు కూడా పెద్దగా రాలేదు. హైదరాబాద్ లోని తన నివాసానికే పరిమితమయ్యారు. అయితే ఆయన తొలుత కాంగ్రెస్ లో చేరారు. అక్కడ యాక్టివ్ గా లేరు. తర్వాత బీజేపీలో చేరారు. బీజేపీలో చేరి తన లక్ ను ఆయన పరీక్షించదలచుకున్నారు. ముఖ్యమంత్రిగా పోటీ చేసిన వ్యక్తి తిరిగి ఆ పదవి దక్కుతుందనుకుంటేనే ఎమ్మెల్యేగా బరిలోకి దిగుతారు. కానీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఆ అవకాశం ఎటు చూసినా లేదు. దీంతో ఆయన పార్లమెంటు ఎన్నికలకు పోటీ చేయాలని భావించారు. నిజానికి రాజంపేట నియోజకవర్గం ఆయనకు కొట్టిన పిండి. సామాజికవర్గం పరంగా పట్టున్న ప్రాంతమది. ఎందుకంటే ఇటు రెడ్డి సామాజికవర్గంతో పాటు అటు కూటమిలో ఉండటంతో టీడీపీ, జనసేన ఓట్లు పెద్దయెత్తున బదిలీ అవుతాయని ఆయన భావించారు. అందుకోసమే తన శత్రువు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్ రెడ్డిని ఓడించాలని బరిలోకి దిగారు. జనసేన మద్దతు ఉండటంతో బలిజ సామాజికవర్గం కూడా తనకు అండగా నిలుస్తుందని భావించారు. అయితే తెలుగుదేశం పార్టీ పదహారు, జనసేన రెండు, బీజేపీ మూడు పార్లమెంటు స్థానాల్లో అంటే ఇరవై ఐదు స్థానాలకు గాను 21 స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందారు. కానీ రాజంపేటలో మాత్రం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అందుకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి మరోవైపు క్రాస్ ఓటింగ్ భారీగా జరిగిందన్న వార్తలు కూడా వస్తున్నాయి. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అత్యధికంగా శాసనసభ స్థానాలు గెలుచుకున్నప్పటికీ నల్లారికి మాత్రం ఓట్లు బదిలీ కాలేదు. అంటే టీడీపీ, జనసేన ఓట్లు ఆయనకు ట్రాన్స్‌ఫర్ కాలేదన్నది నల్లారి సన్నిహితులు అంచనా వేస్తున్నారు. ఆయన సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాత్రం పీలేరు నుంచి శాసనసభ్యుడిగా గెలుపొందారు. కానీ అగ్రజుడికి మాత్రం పరాభావం తప్పలేదు. రాష్ట్ర విభజన సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ఆయన సన్నిహితులు ఈ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఓటేసినా అందుబాటులో ఉండరన్న కారణమా? లేక మరేదైనా ఇతర కారణాలా? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తం మీద ఆయన గెలిచి ఉంటే కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కి ఉండేదన్న అభిప్రాయం మాత్రం వ్యక్తమవుతుంది.

# వైజాగ్ కార్పొరేషన్ టీడీపీ వశం...

విశాఖపట్టణం, జూన్ 10, ఏపీలో తెలుగుదేశం పార్టీ కూటమి భారీ విజయం నమోదు చేసుకుంది. వైసిపి కనీస స్థాయిలో కూడా పోటీ ఇవ్వలేదు. దీంతో ఆ పార్టీలో ఒక రకమైన అలజడి రేగింది. చాలామంది నేతలు సైలెంట్ అయ్యారు. మరికొందరు కూటమి పార్టీలతో ఒక సర్దుబాటు చేసుకుంటున్నారు. స్థానిక సంస్థలు ఏకపక్షంగా వైసీపీ వైపు ఉన్నాయి. ఇప్పుడు స్థానిక సంస్థల ప్రతినిధులు టిడిపి కూటమి వైపు చూడడం ప్రారంభించారు. అందులో భాగంగా విశాఖ నగరపాలక సంస్థ టిడిపి చేతిలోకి రానుంది అన్న ప్రచారం జరుగుతోంది. కొంతమంది అసంతృప్తులతో విశాఖ నగర పాలక సంస్థ మేయర్ పీఠం టిడిపి సొంతం చేసుకుంటుందన్న టాక్ నడుస్తోంది. అదే జరిగితే ఒక సంచలనమే. మిగతా ప్రాంతాల్లో స్థానిక సంస్థలు టిడిపి కూటమి వశమయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.2021లో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. దాదాపు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను వైసిపి కైవసం చేసుకుంది. టిడిపి ఒక్క తాడిపత్రి మున్సిపాలిటీకి పరిమితం అయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు సైతం వైసిపి వశమయ్యాయి. అయితే అప్పట్లో విశాఖ నగరపాలక సంస్థను వైసిపి అనూహ్యంగా సొంతం చేసుకుంది. 100 డివిజన్లకు గాను.. 52 చోట్ల విజయం సాధించింది. టిడిపి 29 చోట్ల గెలిచింది. జనసేన మూడు చోట్ల, సిపిఐ, సిపిఎం, బిజెపి ఒక్కోచోట, ఇండిపెండెంట్లు ఐదుచోట్ల విజయం సాధించారు. అప్పట్లో విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశం ప్రభావితం చేస్తుందని అంతా భావించారు. కానీ వైసీపీ పాలనా రాజధానిగా విశాఖను ప్రకటించిన నేపథ్యంలో.. అక్కడ ఎలాగైనా వైసీపీ జెండా ఎగురవేయాలని భావించింది. అందుకు తగ్గట్టుగానే సర్వశక్తులు ఒడ్డింది. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది.గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి కూటమి వైట్ వాష్ చేసింది. అన్ని నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. వైసిపి కార్పొరేటర్లు 25 మంది వరకు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏకపక్ష విజయాలతో వైసీపీ స్థానిక సంస్థల ప్రతినిధులు ఆందోళనతో ఉన్నారు. వారి పదవీకాలం 2026 వరకు ఉంది. అధికార పార్టీ మద్దతు లేకుండా మనుగడ అసాధ్యమని వారికి తెలుసు. అందుకే వారు కూటమి వైపు మొగ్గు చూపుతారు. విశాఖలో కూడా సీన్ మారుతోంది. కొత్త ప్రభుత్వం కొలువు దీరిన మరుక్షణం వైసిపి కార్పొరేటర్లు పెద్ద ఎత్తున టిడిపిలో చేరడం ఖాయంగా తెలుస్తోంది. అదే జరిగితే గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ పై టిడిపి జెండా ఎగురవేయడం ఖాయంగా తెలుస్తోంది. అయితే ఇది ఒక్క జీవీఎంసీతోనే ఆగదు. మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా పరిషత్ లు , మండల పరిషత్ ల్లో అధికార మార్పిడి కానీ, పార్టీ మార్పిడి కానీ స్పష్టంగా పూర్తవుతుంది.

# ఆ నాలుగు కులాలే కొంపముంచాయా

గుంటూ?, జూన్ 10, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు ఈసారి సరికొత్త పంథాను నేతలకు రుచిచూపించాయి. క్యాస్ట్ కాదయ్యా సామీ... అందరికీ న్యాయం జరగాలన్నదే అభిమతం అన్న సూత్రాన్ని చెప్పకనే ఈ ఫలితాలు తేల్చి చెప్పాయి. ఇప్పుడు అధికారం కోల్పోయిన పార్టీకి, అధికారాన్ని చేపట్ట బోయే పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు ఒక విషయాన్ని చెప్పకనే చెప్పాయి. కులాల కంటే తాము కోరుకున్నది మరొకటి అన్నది చాటి చెప్పాయి. అలాగే సంక్షేమ పథకాల కంటే అభివృద్ధి ముఖ్యమని కూడా నేతలకు ఒక రూట్ ను క్లియర్ చేశాయి. ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడం కాదు.. ఏం చేయగలిగారో.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన ఎలా నడపగలిగారో చెప్పడమే భవిష?యత్ లో అన్ని పార్టీలకు ఇది ఒక పొలిటికల్ లెస్సన్ గా చెప్పాలి. వైఎస్ జగన్ కేవలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంటూ నినాదం చేస్తూ వెళ్లడం ఇతర కులాలకు నచ్చలేదు. తాము కట్టిన పన్నుల మొత్తాన్ని వాళ్లకు పంచి పెట్టడానికే జగన్ ఎక్కువ సమయం కేటాయిస్తున్నారన్న అపప్రధను జగన్ బాగానే మూటగట్టుకున్నారు. ఏ స్థాయిలో అంటే జగన్ ఉంటే తమ కులం ఇక ఎదగలేదన్న రీతిలో జగన్ స్లోగన్ పాయిజన్ లా ఆ ఏడు కులాల్లో పనిచేసింది. తమకు, తమ బిడ్డల భవిష్యత్ బాగుపడాలంటే జగన్ ప్రభుత్వాన్ని దించడమే ముఖ్యమన్న నిర్ణయానికి వచ్చినట్లే బటన్ నొక్కి పడేశారు. అందరూ మాట్లాడుకున్నట్లే ఒకవైపు నిలిచారంటే ఆ కులాల్లో ఎంతటి అసంతృప్తి గూడు కట్టుకుని ఉందో వేరే చెప్పాల్సిన పనిలేదు. ప్రధానంగా అగ్రవర్ణాలైన రెడ్డి, కాపు, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, యాదవ, వడ్డెర కులాలు అధికార వైసీపీకి వ్యతిరేకంగానే పనిచేశాయి. కమ్మ కులాన్ని తొలినుంచి జగన్ బహిరంగంగానే టార్గెట్ చేస్తూ వచ్చారు. వాళ్ల ఆర్థిక మూలాలపై దెబ్బకొడుతూ వచ్చారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలుచేయడంతో పాటు మద్యం దుకాణాలను ప్రభుత్వం తమ చేతుల్లోకి తీసుకోవడంతో ఆ సామాజికవర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడింది. ఎన్నికల సమయానికి అందరూ మూకుమ్మడిగా జగన్ పార్టీపై గళం విప్పారు. బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ సామాజికవర్గంలోనూ ఇదే పరిస్థితి. ఉద్యోగాల కల్పన లేకపోవడం, అభివృద్ధి పూర్తిగా పక్కన పెట్టడంతో ఈ రెండు సామాజికవర్గాలు దూరమయ్యాయని చెప్పాలి. తమ పిల్లలకు ఉపాధి లభించకపోవడంతో ఇదే ప్రభుత్వం కొనసాగితే ఏపీలో ఉండలేమన్న నిర్ణయానికి వచ్చారు. అనేకచోట్ల వారి భూములను కూడా కొందరు దిగువ స్థాయి నేతలు కాజేసే ప్రయత్నం చేశారు. ఆ ఎఫెక్ట్ బలంగా పార్టీపై పడిందని క్షేత్రస్థాయిలో అందుతున్న వార్తలను బట్టి తెలుస్తోంది. ఇక రెడ్డి సామాజికవర్గంలోనూ భారీగా అసంతృప్తి ఉంది. గత ఎన్నికల్లో తమ ఆస్తులను పణంగా పెట్టి పార్టీ విజయానికి కృషి చేస్తే పదవులు, నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టులు అన్నీ వేరే వారికి ఇస్తూ తన ఓటు బ్యాంకును కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో పెత్తందారులు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధం అంటూ జగన్ ఎత్తుకున్న స్లోగన్ రెడ్డి సామాజికవర్గాన్ని హర్ట్ చేసినట్లే కనపడుతుంది. అందుకే ఎక్కువ శాతం ఆ సామాజికవర్గంలో జగన్ పార్టీకి దూరమయ్యారనే చెప్పాలి. జగన్ ను తమ సొంత సామాజికవర్గం నేతగా చూడలేని పరిస్థితి ఏర్పడింది. ఇక యాదవ, వడ్డెర సామాజికవర్గాలు బీసీలలో ఉన్నప్పటికీ వారు కూడా జగన్ పార్టీ వైపు మొగ్గు చూపలేదు.

# కడపలో షర్మిల సాధించింది ఏమిటీ...

కడప, జూన్ 10,వైఎస్ షర్మిల.. రాజన్న బిడ్డనంటూ జనంలోకి వచ్చారు. అయితే జనం నుంచి మాత్రం ఆదరణ పొందలేకపోయారు. తనతో పాటు తన కుటుంబ పరువును పోగొట్టారు. వైఎస్ కుటుంబ సభ్యులకు ఓటమే తెలియని కడప పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఆమె తొలిసారి పోటీ చేసి ఓటమి పాలయి నవ్వుల పాలయ్యారు. ఆమె ఈ ఎన్నికను ఈజీగా తీసుకోవచ్చు కానీ.. కడప చరిత్రలో ఆమె కుటుంబ చరిత్రకు ఒక రెడ్ మార్క్ ను పెట్టేశారనే అనాలి. గెలుస్తానన్న విశ్వాసమో.. లేక అతి విశ్వాసమో తెలియదు కానీ కడప పార్లమెంటు నియోజకవర్గం ఎంచుకుని పీసీసీ చీఫ్ గా ఉండి ఓటమి పాలు కావడంతో పాటు ఒక్క స్థానంలోనూ గెలవకపోవడంతో ఆమె మరో హిస్టరీకి కుటుంబ పరంగా క్రియేట్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో జరిగిన 175 స్థానాలు, పార్లమెంటు నియోజకవర్గాల్లో 5,80,613 ఓట్లు వచ్చాయి. కేవలం 1.72 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. అంటే పీసీసీ చీఫ్



గా వైఎస్ షర్మిల ఉన్న పార్టీకి కేవలం అంత తక్కువ స్థాయిలో ఓట్లు రావడం అంటే.. ఆ పార్టీకి ఇక సమీపంలో రాజకీయ భవిష్యత్ లేదనే చెప్పాలి. ఒకవేళ వైసీపీ అతి తక్కువ స్థానాలు రావడంతో జగన్ పై వ్యతిరేకతతో కాంగ్రెస్ వైపు చూడాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది. ఎందుకంటే ఓట్ల షేర్ చూసి ఎవరూ ఆ పార్టీలోకి వచ్చి చేతులు కాల్చుకునే పరిస్థితిని కొని తెచ్చుకోలేరు. అందుకే రానున్న కాలంలో వైఎస్ షర్మిలకు పీసీసీ చీఫ్ గా పర్యటన చేయాలన్నా, ప్రజల్లోకి వెళ్లాలన్నా ఏం చెప్పుకుని వెళతారన్న ప్రశ్న వెంటనే వస్తుంది. అయితే వైఎస్ షర్మిల ఒకటైతే సాధించగలిగారు. తన సొంత సోదరుడు వైఎస్ జగన్ పై పగ తీర్చుకోగలిగారు. కొన్ని చోట్ల ముస్లిం ఓట్లకు గండి కొట్టడంతో జగన్ పార్టీకి నష్టం చేకూర్చారు. వైఎస్ జగన్ పైనా విమర్శలు చేయడంలో ముందున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య విషయంలోనూ జగన్ ను దోషిగా చూపిస్తూ రాష్ట్రమంతటా పర్యటిస్తూ కొంత వరకూ జగన్ ను డ్యామేజీ చేయగలిగారు. జగన్ కు సొంత ఇంట్లోనే శత్రువులున్నారని ప్రజలు అనుకునేలా చేశారు. ఇది ఒకరకంగా మహిళ ఓటర్లపై కూడా పడిందన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. రాయలసీమలో ఎక్కువగా ముస్లిం, రెడ్డి సామాజికవర్గం ఓటర్లకు గండి కొట్టడంలో సక్సెస్ కాగలిగారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 10 - పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాల వలన ఎక్కడైన పైపులైను డ్యామేజి అయ్యి కలుషిత నీరు ప్రవహించడం, లోతట్టు ప్రాంతాలలో నీరు నిలువ ఉండి ప్రజలకు రాక పోకలకు ఇబ్బంది కలగడం, కల్వర్టులలో మరియు కాలువలలో వర్షపు నీరు ప్రవహించడక పోవడం, వర్షపు నీరు వలన రోడ్లు గుంతలు పడి నీరు నిలబడడం, త్రాగునీటి సమస్య, వీధి దీపాల సమస్య, పారిశుధ్య సమస్య మొదలగునవి ఉన్న యడల నంద్యాల పురపాలక సంఘం నందు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన కమ్యాండ్ కంట్రోల్ రూము సెల్ నెంబరు 7702776048 కు ఉదయం 8.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు తెలుపుకోవచ్చు అని అన్నారు . వాట్సాప్ ద్వారా కూడా సమస్యను తెలుపవచ్చు అని కమిషనర్ తెలిపారు.

# మల్లన్న సేవలో భైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 10 - శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి అమ్మవార్లను సోమవారం టీడీపీసీనియర్ నేత భైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. భైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భ్రమరాంబ అమ్మవారి దయతో శబరమ్మ నంద్యాల పార్లమెంటుకు ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిచిందని, అందుకు మొక్కు తీర్చుకోడానికి వచ్చానని తెలియజేశారు. శ్రీశైలం ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు . అనంతరం ఆయనకు శ్రీశైలం నియోజకవర్గం జనసేన ఇంఛార్జ్ రౌతు అశోక్ కుమార్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# షటిల్ బ్యాట్మింటన్ విజేతలకు బహుమతులు




----విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 10 - నెరవాటి బ్యాట్మెంటన్ అకాడమీ, ఆర్కే బ్యాట్మెంటన్ అకాడమీ లలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల ముగింపులో భాగంగా జరిగిన సంయుక్త షటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. నెరవాటి బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు డాక్టర్ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, క్రీడా సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ కేటగిరీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు,షీల్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ పిజి కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, నెరవాటి బ్యాడ్మింటన్ అకాడమీ గౌరవ సలహాదారు నాగభూషణం, పారిశ్రామికవేత్త గెలివి శ్రీకాంత్, నెరవాటి అకాడమీ మేనేజర్ శ్రీనివాస్ గుప్తా,కోచ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కళలు చాలా అవసరం అన్నారు. తద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నప్పుడు ఎండార్ఫిన్ అనే రసాయనాలు మెదడులో విడుదలై వారిని ఉత్తేజపరుస్తాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరిక మానసిక దారుఢ్యం, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయని, క్రీడల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశమునకు హాజరైన...సుబ్బారెడ్డి

విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి:-డోన్ పట్టణంలో ఇందిరానగర్ నందు నరసప్ప నూతన గృహప్రవేశమునకు హాజరైన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేనా నాయకులు పాల్గొన్నారు.



# నిర్మాణం పూర్తి కాకముందే అడ్మిషన్లను ప్రారంభించిన భాష్యం ప్రైవేట్ స్కూల్...

## డోన్ లోని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి మోసం చేసి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్న భాష్యం స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి... ఎన్ ఎస్ యు ఐ






విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-డోన్ పట్టణం లోని ప్రైవేట్ విద్యా సంస్థ అయినా భాష్యం స్కూల్ పూర్తిస్థాయిలో నిర్మాణం కానప్పటికీ అడ్మిషన్లను ప్రారంభించడం పట్ల ప్రభుత్వ అధికారులు డిఇఓ , డిప్యూటీ డీఈవో, డోన్ ఎంఈఓ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ ,ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు షేక్ షాహిద్ ,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మధు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భాష్యం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తుందని, పూర్తిస్థాయిలో భవనం నిర్మాణం కాకముందే అడ్మిషన్లు చేసుకోవడానికి వారికి ఎవరు అనుమతి ఇచ్చారని ? అయితే పూర్తి నిర్మాణం కాకుండానే అక్కడ తరగతులు నిర్వహించడం భవనం నిర్మాణ దశలో ఉంది గనుక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అటువంటి ప్రమాదాల్లు జరిగితే వాటికి ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు.అయితే డోన్ లోని భాష్యం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఎంత చేస్తున్న డోన్ విద్య అధికారులు పట్టించుకోకపోవడానికి కారణం విద్యాధికారులే వారికి అనుమతులు ఇచ్చారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరి ఎటువంటి పనులు పూర్తి కానీ భవనానికి డోన్ విద్యాధికారులు ఏ విధంగా అనుమతులు ఇస్తారని వారు ప్రశ్నించారు.అయితే ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా అధికారులు భాష్యం ప్రైవేట్ స్కూల్ కు ఎటువంటి అర్హతలు ఉన్నాయో పరిశీలించి, వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేసిన వేలకు వేల రూపాయలు తిరిగి వారి విద్యార్థి తల్లిదండ్రులకు చెల్లించాలని, వారికి ఎటువంటి అనుమతులు లేకుంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యాధికారులను కోరారు. లేని పక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ,ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా బాలకృష్ణ 64 జన్మదిన వేడుకలు



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 10 - నంద్యాల పట్టణంలో స్థానిక టిడిపి కార్యాలయం (ఖలీల్ టాకీస్) నందు సినీ హీరో , హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో బాలకృష్ణ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నేటి తరంలో సాంఘిక, పౌరాణిక జానపథ చిత్రాల్లో నటించి మెప్పించిన ఏకైక నటుడు, సినీ రంగం నుంచి వచ్చి హిందుపూరు శాసనసభ్యునిగా మూడోసారి ఎన్నికై ప్రజా సేవలో కూడా తనకు ఎవరూ సాటి లేరని నిరూపించుకుని, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ద్వారా వేలాదిమంది ప్రాణాలు కాపాడిన మహోన్నత వ్యక్తి నందమూరి బాలకృష్ణ గారని వారు ఈరోజు 64వ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు . వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని వారు మరింత ఉన్నంత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి చేరుకున్న చంద్రబాబు

## ఇక మంత్రివర్గ కూర్పుపై కసరత్తు

అమరావతి,జూన్10 : తెదేపా (అధినేత చంద్రబాబు అమరావతి చేరుకున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రివర్గం ప్రమాణస్వీకారం నేపథ్యంలో దిల్లీ వెళ్లిన ఆయన.. నేరుగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చారు. అక్కడి నుంచి ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు. బుధవారం సీఎంగా ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు మంత్రివర్గ కూర్పుపై చంద్రబాబు కసరత్తు ముమ్మరం చేయనున్నారు. జిల్లాలవారీగా ఎవరెవరికి అవకాశం కల్పించాల నేదానిపై ముఖ్యనేతలతో ఆయన చర్చించనున్నారు. అనుభవం, వివిధ సామాజికవర్గాలకు ప్రాధాన్యం తదితర అంశాల ఆధారంగా ఎవరెవరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే దానిపై ఓ నిర్ణయానికి రానున్నారు. మంగళవారం నాటికి దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరే సమయం ఆసన్నమైంది. ఈ నెల 12న కేసరపల్లి వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అలాగే తన మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు కల్పించాలన్న దానిపైనా చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. పవన్ కళ్యాణ్ పదవి, శాఖలపై ఇటీవల ఓ క్లారిటీ వచ్చినట్టు తెలుస్తోంది. దీనిపై టీడీపీ వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. ఒకవైపు చేతిలో పలు సినిమాలు.. మరోవైపు ప్రజలకు ఇచ్చిన హామీలతో.. పవన్ కళ్యాణ్ కొత్తగా కొలువుదీరే మంత్రివర్గంలో చేరుతారా అన్నది కూడా అనుమానంగా ఉంది. మరోవైపు పవన్ కళ్యాణ్‌కు దాదాపుగా డిప్యూటీ సీఎం పదవి ఖరారైనట్టు టీడీపీ రాజకీయ వర్గాల్లో ఓ టాక్ నడుస్తోంది. అలాగే పవన్ కళ్యాణ్‌కు కీలకమైన శాఖలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించినట్టు తెలుస్తోంది. గతంలో ఇరువురు నేతలిద్దరూ పదేపదే సార్లు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని.. అలాగే వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలు, పంచాయితీలకు సరిగ్గా నిధులు కూడా కేటాయించలేదని పేర్కొన్నారు. దీంతో హోంశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు పవన్ కళ్యాణ్‌కి ఇచ్చే ఛాన్స్ ఉన్నట్టు టీడీపీ, జనసేన వర్గాల్లో టాక్ నడుస్తోంది. అయితే దీనిపై మరో రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అద్భుత విజయాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అసెంబ్లీ స్థానాల విషయానికొస్తే.. టీడీపీ 135, బీజేపీ 8, జనసేన 21 గెలుచుకున్నాయి. ఇక ఎంపీ స్థానాల్లో టీడీపీ 16, బీజేపీ 3, జనసేన 2 గెలిచాయి. అటు వైసీపీ 11 అసెంబ్లీ స్థానాలు, 4 లోక్‌సభ స్థానాల్లో గెలుపొందింది.

# రాయమలుపురం లో కొత్త సంస్కృతికి తెర లేపుతున్న వైసీపీ టిడిపి నాయకులు

## ---పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరుతున్న స్థానికులు





---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 10-నంద్యాల మండలం రాయమలుపురం గ్రామంలో వైయస్సార్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిలో భాగంగా నిర్మించిన సచివాలయాలు, సిసి రోడ్లకు సంబంధించి ఏర్పాటు చేసిన ప్రారంభించిన శిలాఫలకాలను టిడిపి నాయకులు విధ్వంసం చేసారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. తెలుగు దేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను వైసీపీ నేతలు ధ్వంసం చేసారని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. ఇరువురు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నంద్యాల నియోజకవర్గంలో కొత్త సంస్కృతికి తెరలేపు తున్నారని రాయామాల్పురం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతనైతే అభివృద్ధి చేయాలి కానీ అభివృద్ధికి గుర్తులుగా ఉన్న శిలాఫలకాలను ఇరువురు విధ్వంసం చేయడం సరికాదన్నారు. ఇలాంటి దాడులు విధ్వంసాలు జరగకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు .

# ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రత్యేక బస్సులు

## జిల్లా కలెక్టర్ డా జి.సృజన



విభారే న్యూస్ కర్నూలు, జూన్ 10,ఈనెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్ళదలచిన ప్రజలకు నియోజకవర్గానికి 4 బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ డా జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గానికి 4 బస్సులు 11 వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు బయలుదేరి, 12 వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార స్థలికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బస్సుకి 50 మంది చొప్పున నియోజకవర్గానికి 200 మంది ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్ళదలచిన ప్రజల వివరాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కోఆర్డినేట్ చేసుకొని తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఏ పాయింట్ వద్ద బస్సును ఏర్పాటు చేస్తారనే విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా బస్సుల్లో వెళ్ళే ప్రజలకు పాసులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గంలో బస్సులు ఏ పాయింట్ వద్ద పెడుతున్నారనే వివరాలను సోమవారం సాయంత్రం లోపు ఇవ్వాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి వద్ద పెరుగుతున్న గోదావరి

## శ్రీశైలంలోరి వచ్చి చేరుతున్న వరద

రాజమండ్రి,జూన్10(ఆర్ఎన్ఎ): రాజమండ్రి వద్ద గోదావరిలో క్రమేపీ నీటిమట్టం పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలోకి నీరు చేరడంతో నీటిమట్టం పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద 13.79 మీటర్లకు నీటిమట్టం చేరింది.గోదావరి డెల్టాలోని మూడు కాలువలకు బ్యారేజ్ నుండి 8వేల క్యూసెక్కుల సాగు నీరు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టాకు 2 వేల 500, పశ్చిమ డెల్టాకు 4 వేలు, మధ్య డెల్టాకు 15 వందల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల్లో నుండి వస్తున్న నీరు వ్యవసాయ అవసరాల కోసం కాలువలకు విడుదల చేస్తున్నారు. దీనితో బ్యారేజ్ నుండి సముద్రంలోకి ఒక చుక్క నీరు వదలడం లేదు. సాగునీరు వస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తెలుగు రాష్టాల్లోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. గోదావరితో పాటు కృష్ణా నదిలోనూ వరద పెరుగుతోంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190